మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :168 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 15-11-2024 పేజీలు :4 వెల : 2రూ


## కేటీఆర్ మాస్ వార్నింగ్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తెలంగాణ హైకోర్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ(గురువారం)మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ భవన్‌కు లగచర్ల భూసేకరణ గిరిజన కుటుంబాలు చేరుకున్నాయి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉంటానని కేటీఆర్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి సీట్ కోసం మంత్రులు ఎదురుచూస్తున్నారని కేటీఆర్ విమర్శలు చేశారు.నల్గొండ ,ఖమ్మం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , మల్లు భట్టి విక్రమార్క సీఎం చైర్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ముందుగా తన సీట్ పోకుండా రేవంత్ రెడ్డి చూసుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో భూముల ధరలు పెరిగాయని అన్నారు. ఏమైనా అభివృద్ధి చేస్తారేమోనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూముల ధరలు తగ్గాయని చెప్పారు. కాంగ్రెస్ మిగతా నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. లగచర్లలో ఉంది ఫార్మా భూమి అని హైకోర్టు కోర్ట్‌కు సీఎం రేవంత్ అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. బయటకు వచ్చి ఫోర్త్ సిటీ అంటున్నారని కేటీఆర్ విమర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు




నమస్తే హైదరాబాద్ : సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో (%ూప్త్రశీఅవ ఖుజూజూఱఅస్త్ర ఖుంవ%) తాజాగా కీలక మలుపు చోటు చేసుకుంది. . ఈ కేసులో తెలంగాణ హైకోర్టును ఇవాళ(గురువారం) అదనపు ఎస్పీ భుజంగరావు ఆశ్రయించారు. మధ్యంతర బెయిలు పొడిగించాలని న్యాయ స్థానాన్ని కోరారు. ఇదివరకు భుజంగరావుకు మధ్యంతర బెయిల్‌ను నాంపల్లి కోర్టు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇవాళ(గురువారం) సాయంత్రంతో మధ్యంతర బెయిల్ గడువు ముగిసింది. దీంతో హైకోర్టును అదనపు ఎస్పీ భుజంగరావు ఆశ్రయించారు. సోమవారం సాయంత్రం వరకు మధ్యంతర బెయిలు గడువును గడువు పొడిగించింది. దీంతో విచారణ సోమవారానికి వాయిదా పడింది. హైకోర్టులో టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ అవగా.. రాజకీయ నాయకులు కూడా అరెస్ట్ అవుతారంటూ కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో.. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు జారీ చేయడంపై మరింత ఉత్కంఠగా మారింది. ఇప్పటి వరకు అధికారులు.. ఇక నుంచి రాజకీయ నేతల వరుస వచ్చిందనే ప్రచారం జరుగుతోంది. మరి నెక్స్ట్ ఎవరికి నోటీసులు జారీ చేస్తారు? ఎవరెవరికి ఈ కేసులో ప్రమేయం ఉందోననే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. ముఖ్యంగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నట్లు పొలిటికల్ బాంబులు ఈ కేసులోనే పేలనున్నాయా? మరేదైనా కేసులు ఉన్నాయా? అనే చర్చ నడుస్తోంది.

2లో

## డిగ్రీ సిలబస్ మారుతుందోచ్.



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, నవంబర్ 14: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజీల్లో ఆరేళ్ల తర్వాత కొత్త పాఠ్య ప్రణాళికరానుంది. ఈ మేరకు డిగ్రీ సిలబస్‌ను సమీక్షించి ఇప్పటికి అవసరాలకు తగ్గట్లు మార్చాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఇంజినీరింగ్ కోర్సులకు యూనివర్సిటీలు మూడేళ్లకోసారి రివిజన్ చేస్తుండగా, సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లో సిలబస్ మాత్రం ఎప్పటికప్పుడు మార్పులకు నోచుకోవడం లేదు. నామమాత్రంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి, పరీక్షలు నిర్వహించి, పట్టాలిచ్చి పంపించేస్తున్నారు. దీంతో ఆయా డిగ్రీలు వారికి ఏ విధంగానూ ఉపయోగపడక అవస్థలు పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ సిలబస్‌ను మార్చేందుకు ఉన్నత విద్యామండలి కార్యచరన రూపొందించింది.తెలంగాణ రాష్ట్రంలో ఏటా ఇంజినీరింగ్‌లో దాదాపు లక్ష మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. బీఏ, బీకాం, బీఎస్‌సీ, బీబీఎం, బీబీఏ, బీసీఏల్లో 2 లక్షల మంది విద్యార్థులు చేరుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, యూనివర్సిటీ, రెసిడెన్షియల్, ప్రైవేట్, డిగ్రీ కళాశాలలు 1100 వరకు ఉన్నాయి. వాటిలో 80 ప్రభుత్వ, మరో 20 ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు యూజీసీ ప్రతిపత్తి ఉంది. దీంతో ఆ కాలేజీలకు 20 నుంచి 30 శాతం సిలబస్ మార్చుకునే అవకాశం ఉంది. దీంతో అవి ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నాయి. మిగిలిన కాలేజీల్లో మాత్రం ఉన్నత విద్యామండలి నిర్ణయించిందే సిలబస్‌గా కొనసాగుతుంది. ప్రస్తుతం నైపుణ్యం ఉన్న విద్యార్థులకే ఉద్యోగావకాశాలు దక్కుతున్నాయి. ఈ క్రమంలో నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికను సమీక్షించి, నేటి అవసరాలకు తగ్గట్లుగా దానిని మార్చాలని విద్యామండలి నిర్ణయించింది. ఇందుకు సంబంధించి త్వరలో సబ్జెక్టు రివిజన్ కమిటీలను నియామకం చేయనుంది. ముఖ్యంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు దక్కేలా వారిలో నైపుణ్యాలను పెంచడం, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయడం ధ్యేయంగా సిలబస్‌లో మార్పులు చేసేందుకు సంకల్పించింది. దీనితోపాటు ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులకు పెద్దపీట వేయడంవంటి చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. వీలైనంత వరకు డిగ్రీ కొత్త సిలబస్‌కు సాంకేతికతను మిళితం చేయాలని యోచిస్తుంది.

2లో

## మిడి మిడి జ్ఞానంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు: కిషన్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడి మిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని... గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా

2లో

## మంత్రి పొంగులేటి మాస్ వార్నింగ్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు. రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లుగానే ..రేపు రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. అధికారుల మీద దాడి జరగడం మనమీద మనం దాడి చేసుకునట్లేనని అన్నారు. రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని మండిపడ్డారు. గులాబీ గూండాల కుట్రలను రైతాంగం అర్థం చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

2లో

## డీఎస్సీ అభ్యర్థులకు ధ్రువపత్రాల పునఃపరిశీలన..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, నవంబర్ 14: తెలంగాణలో ఇటీవల డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తైన సంగతి తెలిసిందే. అయితే డీఎస్సీ 2024 క్రీడా కోటా కింద ఉపాధ్యాయ కొలువులకు ఎంపికైన అభ్యర్థులకు సంబంధించి విద్యాశాఖకు కొన్ని ఫిర్యాలు వచ్చాయి. దీంతో డీఎస్సీ స్పోర్ట్స్?కోటా అభ్యర్థుల ధ్రువపత్రాలను పున:పరిశీలించాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన వారికి ధ్రువపత్రాలను నవంబర్ 20, 21, 22 తేదీల్లో హైదరాబాద్ దోమలగూడలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో పునఃపరిశీలించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. కొంతమంది అభ్యర్థులు ఫేక్?సర్టిఫికెట్లు పెట్టి స్పోర్ట్స్?కోటాలో ఎంపికైనట్లుగా ఫిర్యాదులు రావడంతో విద్యాశాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.కాగా స్పోర్ట్స్ కోటా కింద మొత్తం డీఎస్సీ పోస్టుల్లో 2 శాతం కేటాయించిన సంగతి తెలిసిందే. దీంతో సుమారు 100 పోస్టులు ఈ కోటాకు కేటాయించారు. వాటి కోసం మొత్తం 393 మంది ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. వాటిని పరిశీలించి స్పోర్ట్స్ అథారిటీ అధికారులు 33 మందికి క్రీడా కోటా కింద పాఠశాల విద్యాశాఖ అధికారులు సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) ఉద్యోగాలు ఇచ్చారు. అయితే వీరిలో ఇద్దరు ముగ్గురి సర్టిఫికెట్లపై ఫిర్యాదులు వచ్చాయి. దీంతో మొత్తం 393 మంది ధ్రువపత్రాలను మరోమారు స్వయంగా పరిశీలించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. విద్యాశాఖ నిర్ణయంతో మొత్తం అభ్యర్థులు మరోసారి ధ్రువపత్రాల పరిశీలకు హాజరుకావాల్సి ఉంటుంది. ఇదే కాకుండా ఇటీవల జరిగిన డీఎస్సీ నియామకాల్లో పలు అవకతవకలు జరిగాయని నిత్యం వార్తలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు అర్హులను పక్కనపెట్టి అర్హతలేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టడంతో.. కష్టపడి చదివిన తాము మాత్రం నష్టపోవాల్సి వస్తుందని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (ఐఎఫ్ఎస్)-2024 మెయిన్స్ పరీక్షల అడ్మిట్ కార్డులను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) విడుదల చేసింది. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టినతేదీ వివరాలను నమోదు చేసి, అధికారిక వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మెయిన్స్ పరీక్షలు నవంబర్ 24, 25, 26, 27, 28, 29, 30, డిసెంబర్ 1 తేదీల్లో రోజుకు రెండు సెషన్లలో జరగనున్నాయి. మొత్తం 150 ఇండియన్ ఫారెస్ట్ సర్వీసు ఉద్యోగాలను ఈ ప్రకటన కింద భర్తీ కానున్నాయి. మెయిన్ తర్వాత మెరిట్ జాబితా విడుదల చేసి, పర్సనాలిటీ టెస్ట్ నిర్వహిస్తారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



## ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 14: తుంగతుర్తి మండల కేంద్రంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి శ్యాంసుందర్ అధ్యక్షతన గురువారం జరిగిన హమాలీ కార్మికుల సమావేశానికి ముఖ్య అతిది విచ్చేసిన ఏఐటియుసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హమాలీ కార్మికుల పొట్ట కొట్టే విధంగా చర్యలు చేపట్టకుండా ప్రభుత్వాలు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకునే చర్యలు చేపట్టాలని సమాన పనికి సమాన వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల కార్మికుల చట్టాలను క్రోడీకరించి వారి యొక్క శ్రమ దోపిడీకి పాల్పడే విధంగా కొత్త చట్టాలను రూపొందించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ ఎప్పటికప్పుడు ఏఐటియుసి 105 సంవత్సరాలుగా అనునిత్యం కార్మికుల సమస్యల పరిష్కార వేదికగా పని చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ విధంగా పనిచేస్తున్న ఏఐటియుసి లో కార్మికులందరూ చేరి బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారామ్ ఏఐటియుసి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి,నాయకులు సర్గం హుస్సేన్,బొంకూరి ఎల్లయ్య,మల్లెపాక లక్ష్మయ్య,బొంకురి వెంకన్న , పాలడుగు మల్లయ్య, అవిలయ్య, వంగాల శ్రీను,దయ్యాల రామచంద్రు, మోదాల వీరయ్య, గుడిపాటి శీను తదితరులు పాల్గొన్నారు

# క్షయవ్యాధి నిర్ధారణపై అవగాహన

నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 14) నాగారం %శ% రోడ్డు రైస్ మిల్ యందు గురువారం అంతర్జాతీయ మధుమేహం దినోత్సవం మరియు టిబి ఆక్టివ్ కేసు నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసి అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎవరికైనా మధుమేహం వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే అదుపులో ఉంచుకోవడం మరియు టిబి లక్షణాలు ఉన్నట్లయితే సకాలంలో గుర్తించి చికిత్స అందిందిస్తే పూర్తిగా నయం అయ్యే జబ్బు అని నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హర్షవర్ధన్ తెలిపారు. క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి 2025వరకు భారత దేశం నుండి పూర్తిగా నిర్మూలించాలని కోరారు. ఎవరికైనా క్షయ లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశ కార్యకర్తలను,అరోగ్య సిబ్బందినీ సంప్రదించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు స్థానిక సిబ్బంది వద్ద పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే మందులను వాడి వ్యాధిని అదుపులో



ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ వినోద,యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, నాగమ్మ,,ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# ఘట్కేసర్లో భాజపా సంస్థగత ఎన్నికల కార్యశాల



ఘట్కేసర్ నవంబర్ 14 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బంధన్ ఫంక్షనాల్లో భాజపా ఘట్కేసర్ మున్సిపాలిటీ, పోచారం మున్సిపాలిటీ సంస్థగత ఎన్నికల కార్యశాల వి హనుమాన్ నాయకత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యశాలకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి విచ్చేసి సంస్థ గత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు చలువాది ప్రవీణ్ రావు,పోచారం మునిసిపాలిటీ అధ్యక్షులు నానవత్ సురేష్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, కొమ్మిది శోభ రాణి,సభ్యత్వ నమోదు ప్రభారి, ఎన్నికల సయోగిలు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కూరపాటి విజయ్ కుమార్, రసాల నర్సింగ్ రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అచ్చినీ నరసింహ, ప్రధాన కార్యదర్శులు గుండ్ల రామతీర్థ, ప్రభంజన్, రాష్ట్ర నాయకులు శ్రీరాములు, పల్లె మధు, సిద్దిరాజు, రవ్వ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# కులగనన వ్యతిరేకిస్తున్న పార్టీలకు పుట్టగతులు ఉండవు. జాజుల శ్రీనివాస్

కాజీపేట నవంబర్ 14 నమస్తే హైదరాబాద్ హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన కులగణన కు వ్యతిరేకంగా బీజేపీ పార్టీ కుట్రలు చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మండి పడ్డారు. తాను చేపట్టిన కుల గణన చైతన్య యాత్ర లో భాగంగా గురువారం కాజీపేట ఫాతిమా జంక్షన్ లోని ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కులగణన వ్యతిరేకిస్తున్న పార్టీ లకు పుట్టగతులుండవని హెచ్చరించారు. బీజేపీ పార్టీ కి బీసీ సమాజం పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సంక్షేమ పథకాలకు, సమగ్ర కులగననకు ఎలాంటి సంబంధం లేదని ప్రజలు భయందోళనలు వీడాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకే రాష్ట్రంలో సమగ్ర కులగణన జరుగుతుందని దీనివల్ల ఎవరికి నష్టం వాటిల్లబోదని తెలిపారు. కులగనన సేకరణకు వచ్చే ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కులగణన పై అగ్రకులనేతలు కుట్రలు చేస్తున్నారని బీసీ సమాజం కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపించారు. బీసీ కులాల లెక్కలు తేలే సమయం ఆసన్నమైందని,బీసీ కులాలు తప్పనిసరిగా కులగణన లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే కులగణపై కేంద్రాన్ని ఒప్పించాలన్నారు. కులగణపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విసృత ప్రచారం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలను చైతన్యం చేసి కులగణన పై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. జాతీయ అధికార ప్రతినిధి తీగల ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ...కుల గణన పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అన్ని కుల సంఘాలపైన ఉందన్నారు. కులగణన ను బీసీ ప్రజలు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలను మోసం చేసినట్టే అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ... స్థానిక ఎన్నిక ల లోపు కులగణన పూర్తి చేయాలన్నారు. కులగణన ను అడ్డుకోవాలని చూస్తే దేనికైనా తెగిస్తామని హెచ్చరించారు. 30ఏళ్లు గా



బీసీ ల కోసం పాటు పడుతున్నామని లెక్కలు తేలే కదా అడ్డు పడితే ఊరుకోబమన్నారు. ప్రొఫెసర్ కూరపాటి మాట్లాడుతూ..ప్రభుత్వం కుల గణన పైన ఇంకా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. రాజ్యాధికారం సాధించేవరకు ఉద్యమాలు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదురాజ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, గౌడ రాష్ట్ర సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, బీసీ సంఘం నాయకులు ఏడునూరి రాజమౌళి, అసిస్టెంట్ ప్రొఫెసర్ చిర్ర రాజు, బీసీ విద్యార్థి నాయకులు అరెగంటి నాగరాజు, డాక్టర్ కూరపాటి రమేష్, అడ్వకేట్ సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతి కుమార్, చిప్ప వెంకటేశ్వర్లు, జనగాం శ్రీనివాస్, కాసగాని అశోక్, మడిశెట్టి నాగరాజు పటేల్, తుపాకుల రవి, బీసీ సంఘం మహిళ నాయకులు మాధం పద్మజ దేవి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి గ్రూప్ అఫ్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం....

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు మార్గదర్శకాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.గురువారం కొండాపూర్ లోని సంస్కృతి గ్రూప్ అఫ్ పాఠశాలలో హొఏర్పాటు చేసిన ద్రోనాచార్య ఛాంపియన్స్ లీగ్ -2%ఎ%24 చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకుని పాఠశాల హొఛైర్మెన్, ఫౌండర్ లక్ష్మణ్ హొఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హొముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ హొచిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశేష వేషాధారణలో చిన్నారులు ఆటపాటలతో ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కార్పొరేటర్ రాగం జ్ఞాపికలను అందజేశారు. అనంతరం కార్పొరేటర్ హొమాట్లాడుతూ..దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని అందుకు ఆయన పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే ను జరుపుకుంటామని అన్నారు. నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టమని నేటి బాలలే రేపటి పౌరులు అనే లక్ష్యంతో పిల్లల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని అన్నారు. ఆయన కుటుంబం అంతా ప్రజల కోసం, దేశం కోసం త్యాగం చేశారని అన్నారు.. వారిని ఆదర్శంగా తీసుకొని పిల్లలు అందరూ ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ హొఛైర్మెన్ తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వి ప్రకాష్ గారు, బాస్కెట్ బాల్ కోచ్ పవన్, స్కూల్ డైరెక్టర్ భవాని, ప్రిన్సిపల్స్ జ్యోతిర్ మయి, సుబ్బలక్ష్మి, జయంతి, స్కూల్ స్టాఫ్, విద్యార్థి విద్యార్థినుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దావెర అనిల్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావెరా అనిల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా. గురువారం తొర్రూర్ క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న అనిల్ కుమార్. ఝాన్సీ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గుగులోతు రాజేందర్, కంటూరి నర్సింగరావు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గనుపాక ప్రదీప్ . మాచర్ల సురేష్,మధు, తదితరులు పాల్గొన్నారు

# ఆనంద్ జ్యోతి పాఠశాలలో బాలల దినోత్సవం



బోడుప్పల్ నవంబర్ 15 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, బోడుప్పల్ లోనీ ఆనంద్ జ్యోతి హై స్కూల్ లో దినోత్సవం ఘనంగా జరిపారు. ప్రిన్సిపల్ భాస్కర్ మరియు వైస్ ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ బాలల దినోత్సవం రోజు ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తుకు పునాది వేసి ఇలా చూస్తామని, ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్యాన్ని మానసిక ఒత్తిడిని అధిగమించేలా ఆనంద జ్యోతి స్కూల్ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

# అక్రమ గోవుల రవాణా చేస్తున్న బండి సీజ్



ఘాట్ కేసర్ నవంబర్ 14 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘాట్ కేసర్ మున్సిపల్ పరిది లోని యామ్నంపేట ఎక్స రోడ్ లో వాహన తనిఖి లో భాగంగా అనుమానాస్పదంగా టి ఎన్ 07 వి ఎమ్ 5419 వస్తుండడం తో తనిఖి చేయగా 73 పశువులను తాళ్ళ తో క్రూరంగా కటివేయడం చూసి డ్రైవర్ నీ అదుపులోకి తీసుకుని విచారించగా వాహన యజమాని ఆదేశానుసారం హైదరబాద్ కు తరలిస్తునన్ని తెలిపాడు. పశువుల అక్రమ రవాణా పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని, పశువులను ప్రభుత్వ గోశాల కు తరలించారు.

# పాల్గొన్న హొకార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 14) మండల పరిధిలోని ఢీ. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం మరియు స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.మరియు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై వివిధ హోదాలలో పలువురిని ఆకర్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి మాట్లాడుతూ చాచా నెహ్రూ కు పిల్లలతో గల అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శోభ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కిష్టయ్య,వీరయ్య, జానకి రాములు, సుధాకర్,వెంకటేశ్వర్లు, అవిలయ్య మొదలగువారు పాల్గొని విద్యార్థులను ప్రశంసించినారు.

## అక్రమంగా నిల్వచేసిన పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసిన పోలీసులు




దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలం ధరావత్ తండ గ్రామానికి చెందిన ధరావత్ రాజేష్ నాయక్ తన ఇంటి దగ్గర గురువారం అక్రమంగా నిల్వ ఉంచిన ఐదు క్వింటల పిడిఎస్ బియ్యాన్ని పక్క సమాచారంతో స్థానిక ఎస్సై సృజన్ కుమార్ పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుల్ యాకేష్, తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామంలో విద్యార్థులకు పెయింటింగ్,డ్రాయింగ్ పోటీలు ...

### అలరించిన చిన్నారుల వీధి నాటకం....కూచిపూడి నృత్య ప్రదర్శన



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : బాలల దినోత్సవం పురస్కరించుకొని మాదాపూర్ లోని శిల్పారామంలో సాహాయ ఫౌండేషన్,శిల్పరామా సంయుక్తంగా అనిత నేతృత్వంలో స్కూల్ విద్యార్థులకి డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాల నుండి దాదాపుగా ఎనభై మంది చిన్నారులు డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలలో పాల్గొన్నారు.పిల్లలందరికీ ప్రశంస పత్రాలు ఇచ్చి ప్రోత్సహించారు. అదేవిధంగా సాయంత్రం సాత్విక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా కుండపై నృత్యం, దీపాంజలి, గణపతి కౌతం, బాల కనకయ్య, బ్రహ్మాంజలి, అష్టలక్ష్మి, గరుడ గమన, మొదలైన అంశాలను మోక్ష, సహస్ర, అశ్విని, జాగృతి, రోషిత, శాన్వి, జాహ్నవి, నియతి, హర్షితలు ప్రదర్శించి అలరించారు.అనంతరం హెచ్ ఎస్ ఎల్ వి మండలి క్షమా గోయల్ ఆధ్వర్యంలో చిన్నారులు వీధి నాటకం(నుక్కడ్ నాటక్) విద్య వ్యవస్థ రీల్ రియల్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులకు రిమాండ్

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన జోగు అర్జున్, రచ్చ చందు అనే వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని గురువారం పక్క సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి వారి నుండి ఎస్సై సృ జన్ కుమార్ గంజాయి పట్టుకున్నారు ఈ కేసులో పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి విచారణ చేసి వారి నుండి 50 కేజీల గ్రామ్స్ గంజాయి ఒక సెల్ ఫోను స్పెండర్ బైక్ సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతటి వారైనా గంజాయి సేవించిన తరలించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కానిస్టేబుల్ యాకూబ్ పాల్గొన్నారు



## కాజీపేట ఫాతిమా బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ డా.కడియం కావ్య ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



కాజీపేట్ నవంబర్ 14 నమస్తే హైదరాబాద్ వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో త్వరలోనే నగర రూపురేఖలు మారనున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులతో కలిసి బ్రిడ్జి నిర్మాణం కోసం వచ్చిన మెటీరియల్ ను పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి బ్రిడ్జి స్లాబ్ నమూనా, రైల్వేట్రాక్ పై నిర్మించే పనులను మ్యాపింగ్ ద్వారా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మీడియతో మాట్లాడుతూ....ఎన్నో ఏళ్ల కళగా ఉన్న కాజిపేట బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయని, మార్చి నెలలో బ్రిడ్జి అందుబాటులో వస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కృషితో నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణం మెటీరియల్ చతిస్గడ్ రాష్ట్రం నుండి తీసుకురావడం జరిగిందన్నారు. వారం రోజుల్లో పూర్తి మెటీరియల్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ నెల 21 వ తేదీన రైల్వే జీఎం కలసి పెండింగ్ లో ఉన్న రైల్వే సమస్యలతో పాటు కాజీపేట రైల్వే బస్టాండ్ ఏర్పటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పన కు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కోరిన కార్పొరేటర్

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) :గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలనీ గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని హొఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ చెందిన సీనియర్ నాయకులు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు హొ వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు పనులు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి శాసన సభ్యులు హొఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. ఆరెకపూడి గాంధీ హొసానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన హొమాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీనివాస్, రఘురాం రెడ్డి,కట్టెల శ్రీను, శ్రీనివాస్, మురళీ మోహన్ చౌదరి, రమేష్,నరేందర్ యాదవ్, యేసు దాస్ కలియ నాయక్, కృష్ణ, ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి నానక్ రాంగూడలో బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభించిన రవికుమార్ యాదవ్, డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడి





నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) :శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడాలో గచ్చిబౌలి డివిజన్ బీజేపీ పార్టీ హొఉపాధ్యక్షులు శివసింగ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని గురువారంహొరాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు హొముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు పార్టీ కార్యాలయం అందుబాటులో ఉంటుందని, హొగచ్చిబౌలి డివిజన్ లో మన బిజెపి హొకార్పొరేటర్ ఉన్నాడని, ఇంకా పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. క్యాడర్ ఇప్పటికే బలంగా ఉందని ముందు ముందు బిజెపి ని హొమరింత బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలనీ, వారికీ మేము అండగా ఉంటామని తెలిపారు..ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కంచర్ల ఎల్లేష్ గారు, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ గారు,రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి రవీందర్ రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి వరలక్ష్మి ధీరజ్,రాష్ట్ర నాయకులు నాగులు గౌడ్, మీన్ లాల్ సింగ్, సంతోష్ సింగ్ హొగచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు,తిరుపతి, గచ్చిబౌలి డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు కిషన్ గౌలి, గచ్చిబౌలి డివిజన్ ఓ బి సి ఉపాధ్యక్షులు హరీష్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు రంజిత్ పూరీ, రాజేందర్,శ్రీకాంత్ రెడ్డి,గోపాల్,రాజు, శేఖర్,రంగస్వామి, బాబ్లీ సింగ్,శేఖర్, శంకేశ్ సింగ్, అరవింద్ సింగ్, దినేష్ , విశాల్ సింగ్, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల ధర్మపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. అంగన్వాడి టీచర్ రామతార విద్యార్థులచే కోలాటం డాన్స్ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ, బాల హక్కులు కాపాడాలని బాలలను పనిలో పెట్టరాదని బాల హక్కులను భంగం కలిగించకూడదని బాలల విద్య సంక్షేమం భవిష్యత్తు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం మనపై ఉందని తెలిపారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..